సినీరిలోకం

దేనికెంత విలువ యివ్వాలి?

పిల్లలూ,

సాయంత్రం వీధిలో బంతి ఆడుకునే పదేళ్ళ ప్రసాదు "ఖెలుసుకో . కో . కో . జవరాలా, నో నో నో అనగలేవా?' అనిపాడుతున్నాడు ఇది ఎక్కడి పాట అని అడిగితే వాడే చెబుతాడు 'ఫలానా సినిమాలో ఫలానా అప్పుడు ఫలానావాడు పాడాడు' అని.

పద్నాలుగేళ్ల సరోజమ్మకూలుకి వెడుతూ "అమ్మా... వెళ్ళొస్తా" అని వీధి మెట్లు దిగుతూ పైన మేడ కేసి చూస్తూ బిగ్గరగా అంటుంది ఇది ఒక సినిమాలో కథానాయిక బన ఒక కాలేజీ విద్యార్థిని మేడ మీద ఉన్న కాలేజీ విద్యార్థి కథానాయకుడికి అందించే సంకేత సందేశమట సరదాకని సరోజ అచ్చం అల్లాగే అంటుంది!

వార్తాపత్రిక విప్పి పన్నెండేళ్ళ శకుంతల ముమ్మందు చూసేది సినిమా ఎడ్వర్ టైజుమెంటు. ఎవరి వరుఏసినీమాలోయాక్టుచేశారు,ఎవరెవరు కథానాయిక – కథానాయకుడు...వగైరా వివరాలు!

ఎనిమిదేళ్ళ సుందర్ వాళ్ళ అమ్మమ్మను ఉదయాన్నే కూచోబెట్టి ఏ యే హాల్లో ఏ సినిమా లున్నయో ఏ కరుపుపెట్టి, వచ్చే సాలు వారాల్లో ఏ యే సినిమాకు తనని తీసుకువెళ్ళవలసిందీ కార్యక్రమం తయారు చేస్తున్నాడు!

పదహారేళ్ళ కాలేజీ విద్యార్థి మోహన్ ఎప్పుడు వీలుదొరికితే అప్పుడు ఇంగ్లీషు పిక్చరుకు పరుగెత్తుతూ ఉంటాడు హాలీవుడ్ సినిమాలలో తెలుగు చిత్రాలలో లేని ఆకర్షణ ఏదో ఉంది వాడికి!

సినిమా చూసివచ్చిన తరువాత ఇళ్ళల్లో 'పాటలు – మాటలు' నిత్యపారాయణం మొదలవుతుంది కథ, కథలో పాత్రలు గురించికాదు–"జగ్గయ్య జమునను ప్రేమిస్తాడు ." ఎన్ టి రామారావు చివరకు సావిత్రిని పెళ్లి చేసుకుంటాడు" నాగేశ్వరరావు, కృష్ణకుమారినిపార్కులో కలుసుకొని " ఇల్లా సాగిపోతుంది కథాకథనం

ఇటువంటి అపారమైన సినిమా విజ్ఞానమూ, సినిమా చైతన్యమూ ప్రదర్శించుతూఉండే పిల్లలు ఎంతో మంది మనకు కనిపిస్తారు

దీనిఒట్టి మనకు ఏమి బోధపడుతోందంటారు? నేడు చూసే సినిమాలలో ఎక్కువభాగం వినోదం, విజ్ఞానం కల్గించడానికి బదులు వెర్రి అనుకరణ, ఆకర్షణ కల్గిస్తున్నాయి, ఇది నిజమంటారా? కాదంటారా? అయితే మన పిల్లలు నేర్చుకోవలసినవి ఇటువంటివే నంటారా? పాడవలసిన పాటలు, నిత్యం చెప్పుకోవలసిన విషయాలు ఇవేనంటారా? కాదు, కాదు

ఇంతకంటె భిన్నమైన విజ్ఞానము, చైతన్యమూ కల్గించే విషయాలు పిల్లలు నేర్చుకోవాలి

దేశభక్తి, జాతీయ భావమూ తోడి ప్రజలపట్ల ప్రేమా కల్గించే ఎన్నో పాటలున్నాయి అవి నేర్చుకోవాలి

పిల్లల్లో సహజంగాఉండే నిర్మలమైన స్వభావాన్నీ, నిష్కల్మషమైన భావాలనూ, గొప్పవారుగా తయారుకావాలనే కాంక్షనూ, ధైర్యం, సాహసం, త్యాగం ఘన్నగు ఉత్తమ గుణాలను వికసింపజేసే నాటకాలు, నాటికలు చదవాలి. ప్రదర్శించాలి

మనదేశం కోసం, మన ప్రజల కోసం పోరాడిన వీరుల–వీర వనితల గాథలను, గొప్ప రచయితల, శాస్త్రజ్ఞుల, కళాకారుల జీవిత కథలను చదవాలి,

నేడు అనేక అద్భుతమైన విజ్ఞాన విషయాలను పరిశోధన చేస్తున్నారు అవేమిటో తెలుసుకోవాలి గగారిన్, టిటోవ్, షెప్పర్డ్ ఘన్నగువారు రోదసిలో పయనించి మానవుడు ఎన్నడూ కనివిని ఎరుగని పరమాద్భుత విషయాలను కనుగొంటున్నాడు అవి తెలుసుకోవాలి

అన్నిటికంటె ముఖ్యంగా నేటి మన సంగతి మనం తెలుసుకోవాలి అంటే మనదేశమూ, మనరాష్ట్రము, మన పరిశ్రమలు, మన వ్యవసాయము, మనరైతులు, మన కార్మికులు మన సాంఘిక పరిస్థితులు మన కళలు వీటన్నిటి గురించి తెలుసుకోవాలి పత్రికలద్వారా, రేడియోల ద్వారా వార్తలుతెలుసుకోవాలి పెద్దలైనవారినుండివినాలి

మరయితే సినిమాలే చూడవద్దని "ధర్మబోధ" చేస్తారా? అని మీరుగాని మరెవరైనాగాని అడగవచ్చు సినీమాలు తప్పక చూడాలి, సినీమాలు తప్పక కావాలి, ఇంకా ఎక్కువ రావాలి పిల్లలకు పెద్దలకు అందరికి ఉత్తమ భావాలను ప్రేరేపించే సినీమాలు అసంఖ్యాకంగా రావాలి వినోదానికి విజ్ఞానానికి సినీమాకంటె నేడు మంచి సాధనం మరొకటిలేదు

అయితే సినిమాలు, విజ్ఞానమూ వినోదమూ కల్గించాలి తప్పితే వ్యామోహం కల్గించేవిగా ఉండకూడదు వ్యామోహం అంటె తెప్పానుకదూ వెర్రిఅనుకరణ, ఆకర్షణ ప్రేరేపించేవి అని ఇవి ఏ విధంగా వ్యాపించుతున్నవీ ముందే చెప్పానుకదా!

దురదృష్టవశాత్తూ మనదేశంలో ప్రస్తుతం 'వ్యామోహం' పెంచే విధంగానే ఎక్కువ సినీమాలు తీస్తున్నారు ప్రజలను ఎంత ఎక్కువగా వెర్రెత్తిస్తే అంత ఎక్కువగా డబ్బు కురుస్తుంది అంత ఎక్కువగా లాభాలు వస్తాయి

లాభాలకోసం సినీమాచిత్రాలను తీసే ఇట్టి పద్ధతి, వ్యాపారపద్ధతి మన దేశంలోవలెనే ఇంగ్లండు, అమెరికా మొదలైన ధనిక దేశాలలో ఉంది కాని లాభాపేక్షతో సినీమాలు తీయని దేశాలు కూడా ఉన్నాయి. సోవియట్ రష్యా, చైనా మొదలైన సోషలిస్టు దేశాలు ఈ దేశాలలో సినిమా చిత్రాలు వ్యాపార సాధనాలు కావు సంఘక్షేమమే అక్కడ ప్రధాన ఆశయం

అయితే మన దేశంలో కూడా పెద్దలు, పిన్నలు అందరూ చూచి ఆనందించ దగిన చిత్రాలు, ఉన్నత భావాలను ప్రేరేపించేచిత్రాలు లేకపోలేదు, అటువంటి చిత్రాలుకూడా ఉన్నాయి కాని ప్రస్తుతంఅటువంటి చిత్రాలు తక్కువగా వస్తున్నాయి. ఇతర దేశాలలో పిల్లలకోసం ప్రత్యేక చిత్రాలు,కార్టూన్‌చిత్రాలు తయారు చేస్తారు ఇప్పుడిప్పుడు మన దేశంలో కూడా పిల్లల చిత్రాలు, కార్టూన్ చిత్రాలు తయారు చేస్తున్నారు. కొన్నిటిని మీరు చూసే ఉండవచ్చు

అందుచేత పిల్లలైన మీరు పెద్దవారితో ప్రతిసినీమాకు తయారవకండి మీరు చూడదగిన సినీమాలు అయితే పెద్దలే మిమ్మల్ని తప్పక తీసుకొని వెడతారు, జీవితంలో దేనికెంత విలువ ఇవ్వాలో మీరు ఇప్పటినుండి నేర్చుకోవాలి ఇట్లు,

చిన్నారిలోకం మామయ్య.

శంకర్స్ బాలలపోటీ

1960 శంకర్స్ అంతర్జాతీయ బాలల పోటీకి 74 దేశాలనుండి 78,000కు పైగా ఎంట్రీలు వచ్చాయి. ఇందులో 70,000 చిత్రాలు, తక్కినవి సాహిత్య రచనలు.

412 బహుమతులు ఇవ్వబడ్డాయి ఇందులో 364 చిత్రాలకు, 48 సాహిత్య రచనలకు ఇవ్వబడ్డాయి. ఈ బహుమతులు 64 దేశాలమధ్య పంపిణీ అయినాయి.

అత్యుత్తమమైన చిత్రం గీసినందుకు 18 ఏళ్ళ వయస్సుగల పోలిష్ బాలిక లిజనోవిజ్ అన్నకు రాష్ట్రపతి పతకం లభించింది.

అత్యుత్తమమైన వ్యాసం వ్రాసినందుకు 15 ఏళ్ళ వయస్సుగల భారతీయ బాలిక రీటా ముఖర్జీకి ఉపరాష్ట్రపతి సువర్ణపతకం లభించింది.

ఐందరు నీవిలు యింజనీరింగు కాలేజీలో నూతన విద్యార్థులకు స్వాగతమిస్తూ పాలకవర్గంవారు ఇటీవలకాలభర జరిపారు శ్రీ నికి జిల్లా జడ్జి శ్రీ జక్కాగా రధ్యక్షత వహించారు.

ఎటో చూపులు



చిత్రకారుడు. శ్రీ ఎం. శంకరరావు (అనకాపల్లి)

చిత్రజగత్తు

* రాజకీయ "నిపుణుల" నైతిక అంధత్వం *

సినిమా వ్యాపారస్తులకు సినిమా కళను గురించి అలోచించటం ఎంత "ఛాందసం" అనిపిస్తుందో, రాజకీయ ప్రవీణులకు నైతిక దృష్టి అవలంబించటం అంత ఛాందసంగా ఉంటుంది కాబోలు.

దేశీయ, అంతర్జాతీయ రంగాలలో కృషి చేస్తున్నవారి మాటుకాస్తూ, రాజకీయ పరిణామాలను గురించి వ్యాఖ్యానాలుచేసి నాబోటి రాజకీయ పామరులకుఏదిఏమిటో తెలియజెప్పే ప్రవీణులు మాట చెబుతున్నాను. రాజకీయాలు ఏదో చదరంగంలాటి ఆట అయినట్టూ అందులో కొందరు నైపుణ్యం ప్రదర్శిస్తున్నట్టూ, మరికొందరు పప్పులో కాలు వేస్తున్నట్టూ పత్రికలలో రాజకీయ వ్యాసాలు రాస్తుంటారు రాజకీయులుకూడా ఒక సామాజిక విషయమేనని అందులోకూడా నీతి అనీతి ఉంటాయని వాళ్ళకి తట్టనులాగుంది

భారతం రాసిన వ్యాసుడు ఈ రకం మనస్తత్వం కలవాడు కాడు. పురాణాలు రాసినవాళ్ళు మనిషిపూసిమారేడు కాయలు తయారుచేసి పుండకచ్చు ప్రతి సంఘర్షణ అనంతరమూ గెలిచిన వారి పక్షాన్ని సమర్థించటానికే అంతరాత్మలను వంచించుకునికూడా ఉండవచ్చు; కాని వారు ధార్మిక, నైతిక దృష్టిని గాలికి వదిలెయ్యలేదు. పైపెచ్చు దాన్ని చరిత్రకు గీటురాయిగా పెట్టుకున్నారు ఈనాటి ప్రపంచాన్ని అలాటి దృష్టితోచూస్తే ఈ ప్రవీణుల ఆ బీజాలు మొలకెత్తి విమర్శకులుగా పెరిగి అంతర్జాతీయ వాతావరణాన్ని కళ్ళలంచెయ్యటం మొదటినుంచీ కళ్లారా చూశాను. ఆనాడు కూడా హిట్లరుకూడా అతని అనీతిని రాజకీయ సూత్రాల ఆధారంతో సమర్థించిన "నిపుణులు" వ్యాసాలు చదివి వీరగించుకున్నాను.

నాకు కొప్ప రాజకీయ విశ్లేషకుడున్నాడని చెప్పుకుంటాడు, రాజకీయాలలో నీతికి స్థానం ఉన్నదని గుర్తించిన వాడెవ్వడూ చీనాడూ హిట్లరులో "మంచి" చూసి ఉండడు

ఈనాడు ప్రపంచం మరొక దారుణ సంక్షోభానికి గురికాబోయే పరిస్థితి ఏర్పడింది. దీనిముందు రెండవ ప్రపంచ యుద్ధం దీపావళి పండుగలాగా ఉండబోతుంది హిట్లరుకాటికన్నా మరింత స్పష్టంగా నీతి అనీతుల విభజన రాజకీయాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది యుద్ధోన్మాదులూ,ప్రజాస్వాతంత్ర్యానికి బద్ధశత్రువులూ, మారణ బాంబులు ఏర్పాటు చేసేవారూ, ఆత్మహత్యాపరులూ, దేశీయరాజకీయాలలో పశువులన్నా హీనులైనవారి వెనక అండగా నిలబడినవారూ, ప్రపంచ శాంతికి గర్భశత్రువులూ, సంప్రతింపులంటేగుండెలు అదిసేవారూ ఒకేకట్టుగా ఒకేరంగుకేసుకుని,నగ్నస్వరూపాలతో నిలబడ్డారు వారినిగుర్తించటానికి క్రమపడవలసరంలేదు సాధ్యమైనన్ని దేశాలను యుద్ధమార్గాలలో చేర్చటం, అంతులేని డబ్బు సహాయం ఇవ్వటం, ఆయాదేశాలలో యుద్ధ స్థావరాలు ఏర్పాటు చేయటం, ఎక్కడ ఏ కళం ధాలను పెట్టుకుంటారో, ఎటువంటి ఆర్థిక రాజకీయ విధానాలు అవలంబిస్తారో, ఎటువంటి ప్రచారంచేస్తారో, ఎలా అక్కసు సమర్థన చేసుకుంటారో హిట్లరుముసోలినీలుచూపాక ఆనాడు ఆ నరరూప విశాచాలు స్వేచ్ఛగా అవలంబించిన విధానాలను, ఈనాడు నేటో వగైరాకూటాలు దమనుచేశాలలో అవలంబిస్తున్నాయి. "కూట్టు" రాజ్యాలలో ఆ పద్ధతులు సచ్చుపైకాకనబడటంలేదు గుడ్డివానికి కనిపించే ప్రపంచసత్యంకూడా కొందరు రాజకీయ నిపుణులకు కనిపించకపోవటం చిత్రం. జ్ఞాన్ధత్వం నైతికమైంది

కర్షక ప్రబోధము

రచన : కవి వర్మ (శ్రీ చలసాని లక్ష్మీనారాయణవర్మ) వెల అర్ధరూపాయి. ప్రతులకు కవివర్మ, బ్యాంకుపేట, కలపపాడుల పోస్టు, వయా ఇందుపల్లి, కృష్ణాజిల్లా

'కర్షక యువకా' అను మకుటంతో వ్రాసిన చిన్న 'పద్యకావ్య'మిది. కర్షకుల శ్రేయస్సే ఈ కవి ఆశయం. అర్థమను జేత్ర వ్యవస్థపట్టాయల్లో రైతు తీసుకోవలసిన జాగ్రతలను కూడించినాడు. ఆధునికులను వ్రాయడంద్వారా కరణములూ, దేనికి నీళ్ళు ఇవ్వకుండా పీకరుసీతురూ రైతును ఏవిధంగా బాధపెట్టేదీ వర్ణించినాడు. పొలేరును ప్రాణసముదుగానూ,కూలీని కుమారుడుగానూ భావించుకుని రైతుకు కవి ఉపదేశం. ఈ కావ్యాన్ని రైతులోకమంతా ఆదరిస్తుంది.

ప్రబోధ గీతం

ఇది వింత జగ
త్తిది వింత జగ
త్తిది వింత జగ
త్తేరా!! కామ్రేడ్!!

న్యాయానికి - నీడ లేదు
ధర్మానికి – తావులేదు
సత్యానికి స్థానమేది?
అంతా శాంతిలా –
అగుపిస్తుంది –
కనుపిస్తుంది –
పరికించామా – అది
అంతా భ్రాంతి
యేరా!! కామ్రేడ్!!

బలవంతునిదే – సర్వస్వమ్మును
స్రాతబడిన పెను - సిద్ధాంతాలే –
తిరిగి వచ్చాయి – మనపాలికి
మరలి వచ్చాయి –
ధనవంతునిదే – ఘన గౌరవమయి
వెలిగే కాలం కలసి వచ్చింది–
కాదనుటంతా – భ్రాంతి
యేరా కామ్రేడ్!!

ఇది వింత జగ
త్తిది వింత జగ
త్తిది వింత జగ
త్తేరా!! కామ్రేడ్!!

నీతికి విలువలు
నశించిపోయాయి
మాటకు నిలకడ
కృశించి మాసిందీ –
విజృంభించినా
ప్రచండ శక్తులు
విలయతాండవం
చేసే తీరులు
సత్యమురా! నగ్న సత్య
మేరా! కామ్రేడ్!!

ఇది వింత జగ
త్తిది వింత జగ
త్తిది వింత జగ
త్తేరా!! కామ్రేడ్!!

— శ్రీ విజయాత్రేయ

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

రచనలు ఎంతహేతుబద్ధంగా కనిపిస్తాయి! ఈ రచనలు చదివి తలలు ఆడించి, "బాగారాశాడు," అనే వారూ, ఆ రచనల ఆధారంమీద ప్రపంచపరిస్థితిని అర్థంచేసుకునేవారూ, ఎంతఅయోమయంలో పడగలరు!

ఆదికాలంలో దేవదానవులు పోట్లాడుకున్నారట ఆ పోరాటం ఈనాటికింకా సాగుతూనేవున్నది ఉన్నట్టుండి ఇది ఉపద్రవ పరిణామాలు తెచ్చిపెడుతున్నాయి నా జీవితకాలంలో రెండు ప్రపంచయుద్ధాలు జరిగాయి. మొదటి యుద్ధంలో సంఘర్షణ పడిన పక్షాలలో ఏది రాక్షసపక్షమో, ఏది దేవతాపక్షమో, ఏది మానవపురోగమనంకోసం పోరాడిందో, ఏది మానవాభ్యుదయానికి వ్యతిరేకంగా నిలబడిందో స్పష్టంగా తెలియదు జర్మనీ ఓడిపోయిందని తెలియగానే మా ఈడు పిల్లలమంతా సంతోషంతో గంతులేసి రోజల్లా ఉత్సాహంగా తిరగటం మాత్రమే జ్ఞాపకం

రెండో ప్రపంచ యుద్ధానికి పునాది హిట్లరు రూపంలో పడినకాటినుంచీ హిట్లరు వెనకవున్న శక్తులు పైకాకి శక్తులని నాకు స్పష్టంగా తెలుసు 1931 లో అనుకుంటాను హిట్లరు తన పబ్లిసిటీ ఇస్తూ ఒక బ్రిటిషు వారపత్రిక ప్రచురించిన వ్యాసం మొట్టమొదట చదివినప్పటినుంచీ నాకు ఆ మనిషి అంతర్జాతీయ అనీతి బీజాలు నాటుతున్నాడనిపించింది. ఆ బీజాలు మొలకెత్తి విమర్శకులుగా పెరిగి అంతర్జాతీయ వాతావరణాన్ని కళ్ళలంచెయ్యటం మొదటినుంచీ కళ్లారా చూశాను. ఆనాడు కూడా హిట్లరుకూడా అతని అనీతిని రాజకీయ సూత్రాల ఆధారంతో సమర్థించిన "నిపుణుల" వ్యాసాలు చదివి వీరగించుకున్నాను.

నాకు కొప్ప రాజకీయ విశ్లేషకుడున్నాడని చెప్పుకుంటాడు, రాజకీయాలలో నీతికి స్థానం ఉన్నదని గుర్తించిన వాడెవ్వడూ చీనాడూ హిట్లరులో "మంచి" చూసి ఉండడు

ఈనాడు ప్రపంచం మరొక దారుణ సంక్షోభానికి గురికాబోయే పరిస్థితి ఏర్పడింది. దీనిముందు రెండవ ప్రపంచ యుద్ధం దీపావళి పండుగలాగా ఉండబోతుంది హిట్లరుకాటికన్నా మరింత స్పష్టంగా నీతి అనీతుల విభజన రాజకీయాలలో కొట్టవచ్చినట్టు కనిపిస్తున్నది యుద్ధోన్మాదులూ,ప్రజాస్వాతంత్ర్యానికి బద్ధశత్రువులూ, మారణ బాంబులు ఏర్పాటు చేసేవారూ, ఆత్మహత్యాపరులూ, దేశీయరాజకీయాలలో పశువులన్నా హీనులైనవారి వెనక అండగా నిలబడినవారూ, ప్రపంచ శాంతికి గర్భశత్రువులూ, సంప్రతింపులంటేగుండెలు అదిసేవారూ ఒకేకట్టుగా ఒకేరంగుకేసుకుని,నగ్నస్వరూపాలతో నిలబడ్డారు వారినిగుర్తించటానికి క్రమపడవలసరంలేదు సాధ్యమైనన్ని దేశాలను యుద్ధమార్గాలలో చేర్చటం, అంతులేని డబ్బు సహాయం ఇవ్వటం, ఆయాదేశాలలో యుద్ధ స్థావరాలు ఏర్పాటు చేయటం, ఎక్కడ ఏ కళం ధాలను పెట్టుకుంటారో, ఎటువంటి ఆర్థిక రాజకీయ విధానాలు అవలంబిస్తారో, ఎటువంటి ప్రచారంచేస్తారో, ఎలా అక్కసు సమర్థన చేసుకుంటారో హిట్లరుముసోలినీలుచూపాక ఆనాడు ఆ నరరూప విశాచాలు స్వేచ్ఛగా అవలంబించిన విధానాలను, ఈనాడు నేటో వగైరాకూటాలు దమనుచేశాలలో అవలంబిస్తున్నాయి. "కూట్టు" రాజ్యాలలో ఆ పద్ధతులు సచ్చుపైకాకనబడటంలేదు గుడ్డివానికి కనిపించే ప్రపంచసత్యంకూడా కొందరు రాజకీయ నిపుణులకు కనిపించకపోవటం చిత్రం. జ్ఞాన్ధత్వం నైతికమైంది

అక్షర తూణీరం

(4 వ పేజీ తరువాయి)

వచ్చు అయితే, చిల్లర సింగారాలు అసలు మానవత్వ నిరూపణకు అడ్డురాకూడదు.

భూమి గుండ్రంగావుందికాబట్టే నేటి రచయితలలో కొందరు చరిత్రపై పుచూపులు మరల్చారు. జాగరుకాయకుడు నిర్జీవంగాఉంది ఆ నాడు మరకలహాలను రెచ్చగొడుతుంది. ఇక, అల్లూరి సీతారామరాజులో చరిత్రకంటేఊహా, నిజంకంటె అభూతకల్పన, చారిత్రక పురుషుల శీల నిరూపణలో ఎన్నో అక్రమాలు ప్రముఖంగా కనిపిస్తున్నాయి. రాజుగారి బలికి అదే ఇతివృత్తం అయినా, ఇది నాటకమేకాదు, దృశ్యాలమూర్తి.

సినిమాలు చూద్దామా అంటేజాగుల చవితి, కబరి, పొందురంగ మహాత్మ్యం వేంకటేశ్వర మహాత్మ్యం – భక్తంతో తాదాత్మ్యం సాంఘికాలైనా, బంగారంకంటే దిగుమతిచేసి, తెలుగు మాట్లలతో కల్పిన పంచబంగాళం సరుకు. రోజులుమారాయి వంటి నవన చిత్రాల కథలో జీవితం వాతావరణం బలంగా కనిపించినా, చిత్రనిర్మాణం మధ్యభాగానికి వచ్చేసరికి పార్టీల రోజులు మారాయని తెలుసుకొన్న నిర్మాతలు తదనుగుణంగా కథనుకూడా మార్చివేశారు. ముందడుగులో కథ నిజానికి వెనకడుగేనని కుటుంబరావుగారు సమర్థంగా నిరూపించారు. ఆరోజుల్లో చిత్ర నిర్మాణం మొదలై, బాల్యరిష్టాలు దాటి ఈనాటికి తెరకెక్కిన సుళ్ళో పెళ్ళి వంటి చిత్రాల కథ విశాలాంధ్ర పత్రిక గ్రూపుదా మొదటగా నే కనిపించేదేమో, అరాపరాక సమీక్ష దయచేశారు నిజానికి అలాంటి కథ ఇప్పుడు తెలుగు సినిమా రంగంలో మందుకైనా కనిపించదు భార్యాభర్తలు, బావకురదళ్లు, తోడికోడళ్లు, అక్కాచెల్లెళ్ళు, శాంతి నివాసం, శతదినోత్సవాలు, అర్థశతదినోత్సవాలు జరుపుకోవచ్చునాక, నాటకీయంగా ఇవి అతుకులబొంతలు.

ఇక నే నశేది. వ్యాపారానికీ, 'ప్రజాభిమానానికీ', శాస్త్రవాదం నాటక రచనలో కెలిబడిపోయింది, దాని కెల పడిపోయింది. మొదట దీనిని గుర్తిస్తే, తర్వాత లోపపూరణకు పూనుకోవచ్చు. శాస్త్రవాద నాటకాటికా సంప్రదాయాన్ని మూలబడ నివ్వకూడదంటే, ప్రజానాట్యమండలికి ప్రాణప్రతిష్ఠచేస్తే చాలదు వ్యక్తులు చేతులు కలిపితేగదా, సంస్థలు నిలిచేది? వ్యక్తులుకుభయ ఎన్ని అడ్డుగోడులు? ఈర్ష్య, వాడిగోరుతనం స్వార్థబుద్ధి, ఎవడికివాడే యమునాతీరే తత్త్వం పోతుంటే సంస్థలూ పుంజుకోవు: రచయితలూ పూనుకోరు. పూర్వం నాటకసమాజాలకూ, రచయితలకూ బలీయమైన సంధిసూత్రం ఇప్పుడు తెగిపోయింది. రచయితశూన్యమనుండి ఉత్తమ నాటకాన్ని సృష్టించగలడా? అందుచేతనే అనేకమంది రచయితలు సినిమాధిధిలో జేరుపుడాడుతున్నారు. దక్కిందే బొక్కుడు

గ్రంథస్వీకారం

విశ్వకవి

ఇది రవీంద్రనాథ టాగూరు శత వార్షికజయంత్యుత్సవ సంచిక. సంపాదకులు శ్రీ జాస్తి వేంకటనర్సయ్య ప్రకాశకులు : భారతీసమితి, పామర్రు, కృష్ణాజిల్లా. సంచిక వెల 75 న. పై

నానార్థశతకము

రచన : శ్రీ కోగంటి దుర్గా మల్లికార్జునరావు భారతీసమితి, పామర్రు, కృష్ణాజిల్లా. పుస్తకం వెల 50 న పై

జీవన పథము

సుప్రసిద్ధ తత్వవేత్త జేమ్సు ఎలన్ భావాలు యిందులో పొందుపరచబడ్డాయి అనువాదకుడు: శ్రీ తిప్పేని లక్ష్మీనారాయణ, రామకృష్ణ గ్రంథమండలి, పటమట, కృష్ణాజిల్లా. పుస్తకం వెల రు. 1-25 న. పై.

కళాసౌధము

(ఖండ కావ్యము)

రచన : విద్వాన్ తలమర్ల కళానిధి, శ్రీ లక్ష్మీ కళాసౌధము, అరవిందనగర్, అనంతపురం. పుటలసంఖ్య 62, వెల రూపాయి.

బాలగీతాలు

రచన : శ్రీ కొత్త వెంకటగోవిందరావు, ప్రచురణ, రత్నా పబ్లికేషన్స్, 1/48 జానయ్య మొదలి వీధి, మద్రాసు-1 వెల 50 న. పై

మానవశక్తి

(సర్వోదయ మాసపత్రిక

ఇది కడపజిల్లా బద్వేలునుండి శ్రీ. ఎం. వి. స్వామిగుప్త సంపాదకత్వాన వెలువడుతున్నది తొలి సంచిక (ఆగస్టు 15) మా కార్యాలయానికి చేరింది సంవత్సర చందా రు 8 లు.

దైవర్సు

(హాస్య నాటిక)

రచన : శ్రీ సిద్ధాంతి మల్లికార్జునం. వెల : రూ 0-75 న పై. ప్రతులకు. శ్రీ పి కృష్ణమూర్తి, 13/191 గవర్నమెంటు హాస్పిటల్ రోడ్డు - నెల్లూరు

లుముంబా గీతం

రచన. శ్రీ పి. హెచ్. రాజలింగం. అరుణోదయ ప్రచురణ, సిరిసిల్ల, కరీంనగరం జిల్లా.

అశ్వత్థామ

(నాటిక)

రచన. శ్రీమాన్ ఎక్కిరాలకృష్ణమాచార్య, పుటలసంఖ్య 86 వెల 75 న పై. ప్రతులకు. ఉభయసాహితి పబ్లికేషన్స్, విజయవాడ-1.

నాటక మేమయ్యేటట్లు?

ఎతరయ్యా ఈ వైపరీత్యపు పిల్లి మెడలో గంటకట్టే మొనగాడు?

ఏజెంట్లు కావలెను

ఆకర్షణీయమైన డిజైనులలో మా ఆఫ్‌సెట్ క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను మంచి కమీషను. వివరాలకు వ్రాయండి.

Ajanta Art Calendar Mfg, Co, P B 255, Madras-1

PASS PRIVATELY
(Last Chance)
Matric, I A, I Com, B. A
(Govt Recogd)
Send Rs 1 for Prospectus
E B T. COLLEGE,
(V), 208 R B Avenue,
Calcutta—29

ఇంకుయొక్క ప్రవాహము ఆలోచనలకు సహాయము!
కృష్ణవేణి ఇంకు
అన్ని రకముల పెన్నులనుండి హాయిగా ప్రవహించునని పేరొందినది
నాణ్యతను నిరూపించెను
మార్కుతో అమ్మబడుచున్నది

ప్రసాద్ గోల్డ్ ప్రభు పెన్సు
శాంతికు మారుపేరు
ప్రసాద్ పెన్ వర్క్సు బంగారుపేట తెనాలి

శూలహరిణి

వరిమాణాలలకు, లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము పైవ్యాధిఎన్నిసంవత్సరములనుంచియున్నను. ఎంతనోడా వుప్పు సేవించియున్నను, ఏ వయస్సులో యున్నను ఆపరేషన్ లేకనే బాగుజేయబడును.

15 రోజుల మందు బరీదు రు 20/- మూడుమాసాలకు/- అభ్యాస్సుపంపబడును.

అనుభవ వైద్యశాల
బ్రాంచి 77/ గోవిందప్ప నాయుడుపేట, మద్రాసు - 1
స్టాకిస్టు: జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట, విజయవాడ-2.
గుడివాడ హనుమంతరావు/ తెనాలి
పద్మనాభ మెడికల్ స్టోర్స్ - గుంటూరు

ప్రతిచుక్క మీ రక్తమును శుద్ధిచేయును!

రక్తమేగదా! అటు శరీరమునకు, ఇటు మెదడుకు ఆధారమైన ప్రతి చిన్న ధాతువునకు శక్తినిచ్చుచూ ప్రాణమును నిలుపునది అట్టిరక్తము మలినమైనపుడు వచ్చే ప్రమాదముల నొకసారి ఆలోచించుడు! తరచుగా దురద, పుండ్లు, రసికారుట, గజ్జి, బొబ్బలు, వాతరోగం, పొక్కులులాంటి వ్యాధులు వచ్చి మీ జీవితాన్ని దుర్భరం చేస్తూవుంటాయి.



సారిబాదిసలస దశాబ్దాలుగా జగత్ప్రఖ్యాతమైన రక్తశుద్ధికారిగాపేరుగాంచినది. ఇది విరేచనములు సులభముగా విసర్జింపచేయును అన్ని చర్మవ్యాధులను, రక్తమాలిన్యముచేకల్గు యితర వ్యాధుల నివారించును కాలేయమును బాగుచేయును ఆకలి కల్గించును అవిధంగా బలమైన కొత్త రక్తమునిచ్చి మీ ఆరోగ్యమును వృద్ధి చేయును

సారిబాదిసలస
ఉత్తమ రక్తశుద్ధికారిణి

అధ్యక్ష - డా॥ జోగేశ్‌చంద్ర ఘోష్, ఎం ఎ, ఆయుర్వేదశాస్త్రి, యఫ్. సి. యస్. (లండన్), యం. సి. యస్. (అమెరికా), భాగల్పూరు కాలేజి మాజీ కెమిస్ట్రీ ప్రొఫెసర్.

సాధనా
ఔషధాలయ,
డక్కా
ప్రపంచంలో అతి పెద్ద – ఆయుర్వేద సంస్థ.

కలకత్తా సెంటరు : డా॥ నగేశ్‌చంద్రఘోష్, యం బి. బి. యస్. (కలకత్తా), ఆయుర్వేద ఆచార్య. సాధనఔషధాలయ రోడ్డు, కలకత్తా – 48

బ్రాంచీలు : అబిడ్‌రోడ్, సాగర్‌టాకీస్ బిల్డింగ్, హైద్రాబాద్.
మెన్సర్స్ : శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్ట్, రేపల్లె (ఆంధ్రస్టేట్).